# వివేకా హత్యకేసులో అవినాష్‌రెడ్డి నోరు విప్పితే.. ముఖ్యమంత్రి పీఠం కదులుతుంది

**కర్నూలు నూ ్యసిటి, మే 4, ప్రభాతవార్త:** వివేకా హత్యకేసులో అవినాష్‌రెడ్డి నోరు విప్పితే ముఖ్యమంత్రి పీఠం కదులుతుందని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సోమి శెట్టి ఆరోపించారు. 2019 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చి,యువతకు ఉదో ్యగ అవకాశాలు కల్పించి వారిని అన్నివిధాల అదుకుంటామని మోసపూరిత వాగ్దానం చేసి ఓట్లుపొంది అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి వైయస్ జగన ్మోహన్‌రెడ్డి యువతను పూర్తిగా విస్మరించారని పేర్కొన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రంలోని యువతకు అండగా నిలిచేందుకు యువగళం పేరుతో పాదయాత్రకు పూనుకొని 400 రోజులు, 4 వేల కిలోమీటర్ల పాదయాత్రను కొనసాగిస్తున్న లోకేష్ బాబుకు యువకులు, ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున తండోపతండాలు స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. ఇది జీర్ణించుకోలేని ముఖ్యమంత్రి తన శాసన సభ్యులను రెచ్చగొట్టి లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్ పుణ్యమా అంటూ పరిపాలన గాడితప్పిందని రాష్ట్రాని ్ని



అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చారని ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రానికి మేలు జరగాలంటే నారాచంద్రబాబు నాయుడును ముఖ్య మంత్రిగా గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రం కోసం పరితపించే, ప్రజాసంక్షేమం కోసం పాటుపడే నారాచంద్రబాబు నాయుడును వచ్చే ఎన్నికల్లో సంపూర్ణ మెజార్టీతో గెలిపించు కోవాలన్నారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలనకు ప్రతికార్యకర్త చరమగీతం పాడాలని సూచిం చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో భాగంగా..

# కల్లూరు మండలం

**: పందిపాడు గ్రామానికి చెందిన.. వైసీపీ నాయకుడు టిడిపిలో చేరిక**

**కల్లూరు, మే 4, ప్రభాతవార్త:** పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలంలో రెండు రోజుల పాటు కొనసాగుతున్న యువగళం పాదయాత్రలో భాగంగా మొదటిరోజు కల్లూరు మండలం రేమదురు పుసులూరు, బొల్లవరం, బస్తిపాడు స్టేజి, చిన్న కొట్టాల, పెద్ద కొట్టాల వరకు కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అడిగి తెలుసుకుంటు నారా లోకేష్‌తో కలిసి మహిళలతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కల్లూరు మండల పందిపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు అయ్యప్పరెడ్డి వైసీపీని వీడి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.



# ఆరోగ్య భరోసా కల్పించాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశ్యం..!

- : కర్నూలు పర్యటనలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని
- : రూ.3820 కోట్లతో నాడు నేడు కింద ఆస్పత్రుల అభివృద్ధి
- : రూ.8500 కోట్ల ఖర్చుతో 17 మెడికల్ కళాశాలల నిర్మాణం
- : రాష్ట్రంలో 49 వేల మందికి పైగా వైద్య సిబ్బంది నియామకం



**జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు విష ప్రచారం చేస్తున్నాడని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని అన్నారు. చంద్రబాబు నాయుడు ఫ్రస్టేషన్లో విమర్శలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. బాబు చేసిన తప్పుల తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబుకు సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారని ఆమె జోష్యం చెప్పారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో గురువారం ఆమె రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌తో కలిసి పర్యటించారు. నంద్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ పనులను పర్యవేక్షించారు. కర్నూలు జిల్లా కేంద్రంలోని జనరల్ హాస్పిటల్ లో భారీ వ్యయంతో నిర్మించిన డయాగ్నస్టిక్ బ్లాక్ ను, పీజీ ఉమెన్స్ హాస్టల్ బ్లాక్ ను ఆమె ప్రారంభించడంతోపాటు, క్యాన్సర్ హాస్పిటల్ పనులను పరిశీలించారు.**

2లో

**కర్నూలు, ప్రభాతవార్త :**



సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందిస్తుందన్నారు. రూ.500 కోట్లతో కర్నూలు ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామని ప్రకటించారు. రాష్ట్రంలో రూ.8500 ఓట్లతో 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామీణ వైద్యం అభివృద్ధిపరిచేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. ఆరోగ్యశ్రీ ద్వారా 3500 పైగా వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని తెలియజేశారు. తమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దూర దృష్టితో పేదవాడి ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని వైద్య రంగానికి ఎనలేని సేవలు చేస్తున్నారని ఆమె అభివర్ణించారు. చంద్రబాబు నాయుడు హయాంలో ప్రభుత్వం ఆస్పత్రులను నిర్వీర్యం చేసి పేద ప్రజలకు వైద్య సేవలను దూరం చేసిందని ఆమె మండిపడ్డారు. జగన్ చేస్తున్న మంచిని చూసి ఓర్వలేకనే చంద్రబాబు నాయుడు ఫ్రస్టేషన్‌కు లోనవుతున్నారన్నారు. ఫ్రస్టేషన్లో జగన్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని ఆమె దుమ్మెత్తి పోశారు. చంద్ర బాబు నాయుడు హయాంలో అమరావతి స్కిల్ డెవలప్మెంట్ పేర్లతో వేల కోట్లు దొచుకున్నారని విమర్శలు గుప్పించారు. బాబు చేసిన తప్పు లను కప్పిపుచ్చుకునేందుకు తమ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. కర్నూలు మెడికల్ హాస్పిటల్ లో రూ.12.90 కోట్లతో డయాగ్నస్టిక్ బ్లాక్ ప్రారంభించామని, మూడు నెలల లోపల డయాగ్నస్టిక్ బ్లాక్లో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశం తోనే నాడు నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలను మార్చడం జరుగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 3820 కోట్లతో నాడు నేడు కింద ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నామన్నారు.. ఇందులో భాగంగానే కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని రూ. 500 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు రూ. 8500 కోట్లను ఖర్చు చేయడం జరుగుతోందన్నారు. పేదవాడికి పూర్తి స్థాయిలో అండగా ఉండేందుకు ప్రభుత్వ సర్వ జన ఆస్పత్రులతో పాటు వైయస్సార్ హెల్త్ క్లినిక్స్,

# సింహ వాహనంపై ఊరేగిన.. శ్రీదేవిభూదేవి సమేత..
# లక్ష్మి చెన్నకేశవస్వామి



**మిడుతూరు, మే04, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన మిడుతూరులో తిరుణాల సందర్భంగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి సింహ వాహనంపై ఊరేగారు. ముందుగా దేవాలయం నుంచి సింహ వాహనంపై ఆసీనులైన స్వామి గ్రామంలోని పురవీధుల్లో తిరగగా భక్తులు కాయ కర్పూరాలు టెంకాయలు సమర్పించి ఆశీర్వాదం పొందారు. అలాగే రాత్రి స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమైన గరుడ వాహనంపై ఊరేగారు. ఇదిలా ఉండగా శుక్రవారం సాయంత్రం రథోత్సవ కార్యక్రమం జరగనుంది.

# వైభవముగా పాండురంగ.. స్వామి వారి కళ్యాణ



**కోవెలకుంట్ల,మే 4,ప్రభాతవార్త :** పట్టణంలో వెలసిన పాండు రంగ స్వామి బ్రహ్మోత్స వాలు గత నెల 30వ తేది నుండి అంగాంగ వైభవముగా ప్రారంభము కావడము జరిగింది. అందులో బాగంగా గురువారము తెల్లవారుజామున 4గంటల పాండు రంగ స్వామికి భూదేవి శ్రీదేవిలతో వివాహాని వేద పండితులు జరిపించారు. ఈ కళ్యాణము దర ్మకర్త రాంభూపాలరెడ్డి నేతృత్వంలో అంగాంగ వైభవముగా జరిపించారు.

నాటి కౌసికపురమే..

# నేటి కోసిగి..!

- కొత్తగా పెళ్లైన జంటలు రథోత్సవంలో పాల్గొనే ఆనవాయితీ..
- నేడు కోసిగయ్య రథోత్సవం



**మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగికి ప్రత్యేక చరిత్ర ఉంది.. హనుమంతుడికి మారుపేరైన కోసిగి ప్రాంతంలో కోసిగయ్యగా పిలువబడుతూ హనుమంతుడు పూజలందుకుంటున్నాడు. నాటి కౌసికపురమే నేడు కోసిగిగా పేరుతో నెలకుంది.. ప్రతి సంవత్సరం వైశాఖ మాసం శుద్ద పౌర్ణమి రోజు సాయంత్రం కోసిగిలో అత్యంత భక్తి శ్రద్దలతో ప్రజలు వేడుకలు జరుపుకుంటారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం కోసిగయ్య రథోత్సవాన్ని దేవదాయ ధర్మాదాయ శాఖాధికారులు ఆలయ పెద్దలు, భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన చరిత్రను పరిశీలిస్తే...**



**కోసిగి, మే 4, ప్రభాతవార్త :** పూర్వం కౌసిక మహాముని తపస్సు చేసే నిమిత్తం ఈ ప్రాంతానికి వచ్చి గ్రామంలో ఉన్న కొండలో తపస్సు చేశాడని, అందుకే ఈ కొండను కౌసిక ముని కొండగా, అలాగే ప్రాంతాన్ని కౌసిక పురంమని పిలిచేవారు. కాల క్రమేణ కౌసికపురమే కోసిగిగా మారిందని గ్రామ పెద్దలు చెబుతు న్నారు. అంతేకాక ఈ గ్రామానికి మరో ఇతిహాస కథను కూడ చెప్పుకుంటారు. రామ, రావణ యుద్ద సమయంలో మూర్చపోయిన లక్ష్మణున్ని మూర్చనుండి లేపేందుకు సంజీవని చెట్టును తెమ్మని రాముడు ఇచ్చిన ఆదేశాల మేరకు వెళ్లిన హనుమంతుడు తిరుగు ప్రయాణంలో ఇక్కడ ఉన్న కొండ మీద కాస్తా విశ్రాంతి తీసుకున్నారని, అందుకే ఈ కొండను తిమ్మప్ప గట్టుఅని, అలాగే వానరులు(కోతులు) అధికంగా ఉండటం ద్వారా కూడా కోసిగిగా ప్రతీతి చెందిందని గ్రామస్థులు చెప్పుకుంటున్నారు. దీంతో ప్రతి సంవత్సరం కోసిగయ్యకు రథోత్స వం నిర్వహించడం సంప్రదాయంగా మారింది.. ముఖ్యంగా హనుమంత డికి ప్రతిరూపమైన కోసిగయ్య గుడి కూడా కోసిగిలో ఎన్నో ఏళ్ల క్రితమే నిర్మించారు.. అలాగే గ్రామాల్లో దాదాపు 60శాతం వరకు ప్రజలు కోసిగయ్య పేరుతోనే చెలామణి అవుతుంటారు.. అంతేకాక కొత్తగా పెళ్లి చేసుకున్న నూతన దంపతులు జంటగా ఈ రథోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని ఇక్కడి భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ ఎరిసావలి నేతృత్వంలో ఎస్ఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

**మరుగున పడుతున్న దేవాలయ అభివృద్ధి:**

కాగా ఎంతో పురాతనమైన చరిత్ర కలిగిన కోసిగయ్య దేవాలయం అభివృద్ధికి నోచుకోవడం లేదు.. తేరు మైదానంలో ఎన్నో వ్యాపార దుకాణాల సముదాయాలున్నప్పటికి వాటి నుండి వచ్చే ఆదాయంతో దేవాలయంను ఎంతో అభివృద్ధి చేయవచ్చు.. అంతేకాక ఈ దేవాలయం దేవదాయశాఖలోకి చేరినప్పటికి గత మూడు సంవత్సరాలుగా పాలకమండలి లేకపోవడంతో శాఖ అధికారులే ఈ ఉత్సవాలను తూతూ మంత్రంగా నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారు.. దీంతో కోసిగి ప్రజల మనోభావాలు దెబ్బతినే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.. ఇప్పటికైన ప్రభుత్వం పాలకమండలిని ఏర్పాటు చేసి కోసిగయ్య ఉత్సవాలను సక్రమంగా నిర్వహించి దేవాలయ అభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం ఎంతైన ఉంది..

# పేద ప్రజలకు.. వైద్యసేవలు సులభతరం

- రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు మంజూరు
- 5 మెడికల్ కళాశాలలకు ఈఏడాది నుంచి 150 సీట్లతో అడ్మిషన్లు
- విలేజ్ క్లినిక్‌లతో ప్రజల ముంగిటకే వైద్యసేవలు
- వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడుదల రజనీ



**నంద్యాల, మే 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద ప్రజల ముంగిటకు వైద్య సేవలు అందిస్తు విలేజ్ క్లినిక్‌ల దా ్వరా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యకరంగా ఉండేందుకు నూతన పథకాలను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి వైయస్ జగన ్మోహన్‌రెడ్డి పేద ప్రజల పాలిట దేవుడిగా నిలిచారని వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి విడుదల రజనీ పేర్కొన్నారు. గురువారం నంద్యాలకు వచ్చిన సంద ర్భంగా నంద్యాల ప్రజల చిరకాల వాంఛ మెడికల్ కళాశాల భవననిర్మాణాలను రూ.475 కోట్లతో నిర్మిస్తున్నారు. నిర్మాణ పనులు 90 శాతం పూర్తి అయ్యాయని ఈ విద్యాసంవత్సరం నుంచే 150 మంది ఎంబిబిఎస్ విద్యార్థులు విద్యను అభ్య సించేలా జాతీయ వైద్య విధామండలి అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన



రాజేంద్రనాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టరు డా.మన జీర్ జిలాని సమూన్, ఏపీఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టరు మురళీధర్‌రెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, మున్సిపల్ చైర ్మన్ మాబున్నిసా, రాష్ట్ర హస్తకళల డైరెక్టరు సునీత అమృతరాజ్‌లు పాల్గొన్నారు. ఈస ందర్భంగా మంత్రి రజనీ మాట్లాడుతూ మెడికల్ కళాశాల నిర్మాణానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా చేధించి రాష్ట్ర ముఖ్యమ ంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఈఏడాది 17 మెడికల్ కళాశాలల నిర్మాణ పనుల్లో 5 మెడికల్ కళాశాలలను ప్రాధా న్యతగా తీసుకొని పనులు ప్రారంభించా మన్నారు. ఇందులో నంద్యాల, విజయ నగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలి పట్నం కళాశాలల్లో ఈఏడాది ఆగష్టు నుంచి మొదటి సంవత ్సరం ఎంబిబిఎస్ విద్యార్థులు విద్యను అభ్యసించేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇప్పటికే 3 కళాశాలలక జాతీయ వైద్య విధానమండలి అనుమతులు వచ్చాయని ఈఏడాది 750 ఎంబిబిఎస్ సీట్లు రాష్ట్రానికి అధికంగా వస్తాయని మంత్రి వివరించారు. ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లా



డుతూ పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా కొత్త జిల్లాల ఏర్పాటులో నంద్యా ల జిల్లాకు యుద్ద ప్రాతిపదికన మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు పూరి ్తచేశామన్నారు ఎన్ని రాజకీయ ఒత్తిళ్లు అడ్డం వచ్చినా ముఖ్యమంత్రి ప్రత్యే ్యక చొరవతీసుకొని కళాశాల వచ్చేందుకు కృషిచేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఆర్ఎఆర్ఎస్ పరిధిలోని 50 ఎకరాల్లో రూ.475 కోట ్లతో మెడికల్ కళాశాల భవన నిర్మాణాలు వేగవంతంగా పూర్తిఅవుతున్నాయన్నారు. నంద్యాల ప్రాంత వాసుల కల నెరవేర్చిన ముఖ్య మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఛాయచిత్ర ప్రదర్శనను తిలకించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఆసుపత్రి పర్యవేక్షకులు వరప్రసాద్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.రాగిరి వెంకట రమణ, డిసిహెచ్ఎస్ జప్రుల్లాతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

నేడు ముచ్చుమర్రిలో జమ్ములపరమేశ్వరీదేవి..

# గుడి ప్రతిష్ఠ మహోత్సవం

**పగిడ్యాల, మే 4,ప్రభాతవార్త** పగిడ్యాల మండలం ముచ్చు మర్రిలో మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి ఆధ్వ ర్యంలో శుక్రవారం శ్రీజమ్ముల పరమేశ్వరీ దేవి గుడప్రతిష్ఠ మహోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రతిష్ఠా మహత్సవ కార్యక్రమంలో



అందరు పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలనీ బైరెడ్డి రాజశేఖరెడ్డి కూతురు డాక్టర్ బైరెడ్డి శబరి, అల్లుడు డాక్టర్ శివచరణ్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం అనంతరం అన్నధాన కార్యక్రమం ఏర్పాటు చేశామనీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

# వైభవంగా శ్రీ నరసింహస్వామి జయంతి వేడుకలు

**మంత్రాలయం,మే 4,ప్రభాతవార్త:** కర్ణాటకలోని బెంగళూరులో ఉన్న నంజన్‌గూడలో వెలసిన శ్రీ నరసింహస్వామి జయంతి వేడుకలు మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో గురువారం వైభవంగా జరిగాయి. అదేవిధంగా శ్రీ విభుదేంద్రతీర్థుల స్వప్నలబ్ద శోదసబాహు నరసింహస్వామికి పూజలు చేశారు. ఈ పూజల్లో భాగంగా స్వామివారికి మహా అభిషేకం నిర్వహించారు. మంగళ హారతి, తీర్థప్రసాదాలతో భక్తులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వాదం పొందారు. తరలివచ్చిన భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు.





# 'గుండం అంజనేయస్వామి సమీపంలో బయల్పడిన గుహలు'

- బండరాళ్లను తొలగించి లోపలికి వెళ్లిన గ్రామస్థులు
- కిలోమీటరు మేర గుహ ఉన్నట్లు గుర్తింపు



**కోరుమానుపల్లె(కొలిమిగుండ్ల), మే 4, ప్రభాతవార్త :** మండలంలోని కోరుమానుపల్లె సమీపంలో గల ప్రసిద్ద పుణ్యక్షేత్రం గుండం అంజనేయస్వామి సమీప కొండల్లో గుహలు బయటపడ్డాయి. దీంతో మండలంలో గుహలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. గుండం అంజనేయస్వామి అలయంలో పూజలు చేసే శివస్వామి కొండవైపు వెళ్లి వుండగా, కొండకు గుహలాంటి మార్గం కనిపించింది. అయితే పెద్ద బండరాళ్లు అడ్డుగా వుండడంతో అవి గుహలు అన్న విషయం ఇంత కాలం గుర్తించలేదు. శివస్వామి గ్రామస్థులు కొండయ్యగౌడు, రామక్రిష్ణారెడ్డి, పలువురు గ్రామపెద్దలు అక్కడికి చేరుకొని బండరాళ్లు తొలగించే పక్రియ చేపట్టారు. దీంతో గుహలకు దారి కనిపించింది. దీంతో గ్రామస్థుల ఆధ్వర్యంలో గుహలోని దారిలో అడ్డుగా వున్న రాళ్లను తొగిస్తున్నారు. సుమారు కిలోమీటరు మేర దారి కనిపించిందని గ్రామస్థులు పెర్కొంటున్నారు. మరింత అభివృద్ధి చేస్తే గుహలు ఎంతమేర వున్నాయన్న విషయం బయటికి వస్తుందని తెలిపారు. గుండం అంజనేయ స్వామి సమీపంలో గుహలు బయట పడ్డాయని తెలియడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గుహలు చూడటానికి ఆసక్తి కనబరుస్తున్నారు.






# ఆరోగ్య భరోసా కల్పించాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశ్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్స్ అభివృద్ధి చేస్తున్నామని, మునుపెన్నడూ లేని విధంగా జీరో వేకెన్సి పాలసీ తో ముందుకు వెళ్తూ, 49 వేలకు పైగా వైద్య, ఆరోగ్య రంగంలో నియామకాలు చేపట్టడం జరిగిందని మంత్రి తెలిపారు.

సర్వజన ఆసుపత్రిలో రూ.12.90 కోట్లతో నిర్మించిన దయాగ్నస్టిక్ బ్లాక్ను, మెడికల్ కాలేజ్ లో రూ.4.50 కోట్లతో నిర్మించిన మహిళా పి.జి.హాస్టల్ భవనాలను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్తో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న స్టేట్ క్యాన్సర్ సెంటర్ పనులను మంత్రి విడదల రజిని తనిఖీ చేశారు. సర్వజన వైద్యశాల అవరణంలో నూతనంగా నిర్మిస్తున్న స్టేట్ క్యాన్సర్ సెంటర్ పనులను మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అందులో భాగంగానే క్యాన్సర్ చికిత్సలపైన కూడా ప్రత్యేక దృష్టి సారించి కర్నూలు ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుబంధంగా రాష్ట్ర స్థాయి క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నిర్మాణాన్ని శర వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 120 వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న తొలి రాష్ట్ర స్థాయి క్యాన్సర్ ఆస్పత్రి త్వరలో కర్నూలు జిల్లాలో అందుబాటులోకి రానుందని తెలిపారు. క్యాన్సర్ సెంటర్ ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నిర్మిస్తున్నామని అన్నారు. క్యాన్సర్ చికిత్సలకు అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాల ఏర్పాటు ప్రక్రియ టెండర్ ప్రాసెస్ లో ఉన్నాయని అన్నారు. హై ఎండ్ రేడియేషన్ అంకాలజీ, మెడికల్ అంకాలజీ, సర్జరీ అంకాలజీ విభాగాలను అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందని అన్నారు. ఎక్విప్మెంట్స్ను వీలైనంత త్వరగా సమకూర్చాలని ఏపీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్కు మంత్రులు ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, ఏపీఎంఎస్ఐడిసి ఎండి డి.మురళీధర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నారవు రెడ్డి మౌర్య, ఏడిఎంఈ సత్య వరప్రసాద్, ఏపీఎంఎస్ఐడిసి ఎస్ఈ కృష్ణారెడ్డి, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.నరేంద్ర నాథ్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సుధాకర్, డాక్టర్. రామ గిడ్డయ్య, ఏపీఎంఎస్ ఐడిసి ఈఈ రాజగోపాల్ రెడ్డి, కర్నూల్ మెడికల్ కాలేజ్ ఏడి అనిల్ కుమార్ రెడ్డి, డిఐఓ ప్రవీణ్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ , వైస్ ప్రిన్సిపల్ సాయి సుధీర్, నగర కార్పొరేటర్లు కైఫా పద్మ లతా రెడ్డి, విజయలక్ష్మి, హర్ష ఫర్విన్ తదితరులు పాల్గొన్నారు.

## భారత భారతి జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతుడు బాబా సాహేబ్ అంబేద్కర్



**కర్నూలు విద్య, మే 4, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహేబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మహిళా ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు బహుజన టీచర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో భారత రాజ్యాంగం-మహిళల హక్కులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్తమ వ్యాసకర్తలకు అభినందన సభను స్థానిక టిజివి కళాక్షేత్రంలో నాగమ్మపూలే (రిటైర్డు డిప్యూటి కలెక్టరు) ముఖ్యఅతిథిగా, ఆచార్య వల్లెపోగు వెంకటలక్ష్మమ్మ విశిష్ట అతిథిగా హాజరై భారత రాజ్యాంగం-మహిళల హక్కులపై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహేబ్ అంబేద్కర్ మహిళా జీవితాల్లో వెలుగులు నింపారని మనువాద దుర్మార్గాలను పాతరావేశారన్నారు. ఈదేశంలో మహిళలు అనుభవిస్తున్న ప్రతి హక్కు అంబేద్కర్ బిక్షేనని, నేటికి మనువాద పోకడలున్న పాలకులు మహిళల హక్కులను కాలరాయడానికి యత్నిస్తున్నారన్నారు. నేటి మహిళలు తమ ఇళ్ళలో భగవత్ గీత, ఖురాన్, బైబిల్తో పాటుగా భారత రాజ్యాంగాన్ని తమ పూజ గదుల్లో ఉంచుకోవాలన్నారు. నేటి తరం పిల్లలకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు రాజ్యాగం గొప్ప తనాన్ని, రాజ్యాంగ విలువలను నేర్పాలన్నారు. ఉత్తమ వ్యాసకర్తలకు ఘనంగా సన్మానించి బాబాసాహేబ్ చిత్రపటంతో పాటు పుస్తరూపంలో బహుమతులను అందించారు. కార్య క్రమంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు రామశేషయ్య, అధ్యక్షులు జి భాస్కర్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి డి రమాదేవి, సావిత్రి, విజయకుమారి, నాగార్జున, పెరికల రంగస్వామి, చిరంజీవిలు పాల్గొన్నారు.

## విలువలతో ,నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థానాలు సొంతం



**కర్నూలు విద్య, మే 4, ప్రభాతవార్త:** విలువలతో కూడిన విద్య, నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థానాలు సొంతం చేసుకోవచ్చని నారాయణ పాఠశాలల ఏజీఎం రమేష్ కుమార్ పేర్కొన్నారు. నగరంలోని అంబేద్కర్ భవనం నందు గాయత్రి ఎస్టేట్ నారాయణ పాఠశాల అధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నారాయణ పాఠశాలల ఏజీఎం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మంచి విలువలతో కూడిన, మెలకువలు నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసిస్తే జీవితంలో ఉన్నత స్థానాలు సొంతం చేసుకోవచ్చన్నారు. అటువంటి విద్యను అందిచడంలో నారాయణ విద్యాసంస్థలు ముందంజలో ఉన్నాయన్నారు. ఇ-చాంప్స్ నుండి హైస్కూల్ వెళ్లె విద్యార్థులందరికి మాదిరి పట్టాలని అందించి అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఐ దుర్గాలక్ష్మి,కో-ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, రెహానా పర్వీన్, అరుణ పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థులు చేసిన అభినయ నృత్యాలు ఎంతో అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిజెంద్ర గౌడ్ వైస్ ప్రిన్సిపాల్ శిరీష, హుస్సేనయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అందరు సహకరించండి

– ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి



**బేతంచెర్ల, మే4, ప్రభాతవార్త:** మండలంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి సహకారంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజాప్రతి నిధులుగా అందరు సహక రించాలని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి కోరారు. గురువారం ఎంపిడివో కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి వారి శాఖల్లో గడిచిన మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను నివేదించడం జరిగింది. ఈ సందర్భంగా నాడు-నేడు పనుల కింద మండలంలోని 35పాఠశాలల్లో జనులు జరుగుతున్నాయని ఎంఈవో సోమశేఖర్ తెలిపారు. అయితే సిమెంట్నగర్లో అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి అక్కడి ప్రజలు అంగీకరించడంలేదని దీని పై ఉన్నతాధికారులు దృష్టిసారించాలని కోరారు. అలాగే ప్రస్తుతం సిమెంట్నగర్లో ఉన్న పాణ్యం సిమెంట్స్ ఎయిడెడ్ పాఠశాల ప్రభుత్వానికి అప్పజెబితే భవనాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని ముందస్తుగానే ఉన్నతాధికారులు దృష్టిసారించాలని ఎంఈవో సమావేశం దృష్టికి తేవడం జరిగింది. నాడు-నేడు పనుల్లో పాఠశాలలు పున:ప్రారంభమయ్యే జూన్ 12నాటికి పూర్తయ్యేలాగా సర్పంచ్లు సహకరించాలని ఆయన కోరారు. అలాగే పలు శాఖల అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించడం జరిగింది. మండలానికి వస్తున్న నిధులను వినియోగించుకోని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి ప్రజాప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ నరేంద్రనాథ్రెడ్డి, ఎంపిడివో వెంగన్న, మండల స్థాయి అధికారులు, మండల ప్రత్యేక అధికారిణి, సర్పంచ్లు, ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం



**నంద్యాల టెక్కె, మే 04, ప్రభాతవార్త:** నంద్యాల ఆర్టీసీ కార్యాలయంలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నంద్యాల ఆర్టీసీ డిపో మేనేజరు గంగాధర్ రావు తెలిపారు. డయల్ యువర్ కార్యక్రమం 5వ తేది శుక్రవారం ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం ఉంటుందని డీఎం తెలిపారు. ప్రయాణీకుల సౌకర్యార్థం, ప్రయాణీలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రయాణీకుల ద్వారా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఈకార్యక్రమం ఏర్పాటు చేసిన ఆయన తెలిపారు. ప్రయాణీకులు ఏవైనా సమస్యలు ఉంటే 9959225800 నంబరుకు ఫోను చేసి సమస్యలు, సూచనలు తెలిపాలని డీఎం కోరారు.

## ప్రత్యేక అధార్కార్డు నమోదు కేంద్రాన్ని పరిశీలించిన మండల అధికారులు



**పగిడ్యాల, మే 4,ప్రభాతవార్త :** ప్రత్యేక అధార్ కార్డు నమోదు కేంద్రాన్ని మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విస్తరణాధికారి పుల్లయ్య పరిశీలించారు. పగిడ్యాల గ్రామ సచివాలయం -1,లో గురువారం ఐదు సంవత్సరాల లోపు పిల్లల ఆధార్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన అధికారులు ఎంత శాతం పిల్లల నమోదు కార్యాక్రమము జరిగిందనీ ఆరాతీశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల తల్లిలేదా తండ్రికి నమోదు చేసేందుకు ఏమి ధృవీకరణపత్రాలను తీసుకునిరావాలో వారికి వివరంగా తెలియజేయాలనీ, ఆధార్నమోదు చేసేటప్పుడు తప్పిదాలకు తావులేకుండానమోదు చేయాలనీ డిజిటల్ సహాయకులు అశోక్, చంద్రకుమార్ కు మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విస్తరణఅధికారి పుల్లయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఐదు సంవత్సరాలోపు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## పగిడ్యాల గ్రామపంచాయతీలో ఉచితవైద్యాశిభిరము



**పగిడ్యాల, మే 4,ప్రభాతవార్త :** పగిడ్యాల గ్రామపంచాయతీలో గురువారం కర్నూలు ఓమ్ని ఆసుపత్రి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యాశిభిరాన్ని పగిడ్యాల జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి,గ్రామసర్పంచ్ పెరుమాల శేషన్న ప్రారంభించారు. ప్రముఖవైద్యులు డాక్టర్ సాహెబ్, వెన్నెల బిపి, షుగర్, ఈసీజి పరీక్షలు నిర్వహించిన అనంతరం వ్యాధులకుమందులు అందజేశారు. వైద్యశిభిరములో పాల్గొని పరీక్షలు చేయించుకున్నవారికి సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఓమ్ని అసుపత్రి క్యాంపు కోఆర్డినేటర్ గంగాధరరెడ్డి, పృద్వి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో దళితుపై ఆగని దమనకాండ

**నంద్యాల టెక్కె, మే 04, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పాలనలో దళితులపై దమనకాండ ఆగడం లేదని దళితుల కోసం వైకాపా ప్రభుత్వం చేసింది ఏమి లేదని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దికెర కైలాష్ ధ్వజమెత్తారు. వైకాపా పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు డ్రైవరు సుబ్రహ్మణ్యం మొదలుకొని వెటర్నరీ ఉద్యోగి అచ్చన్న వరకు దళిత ఉద్యోగులపై దారుణ హత్యలకు పాల్పడుతునా న్న సైకో జగన్కు చీమ కుట్టినట్లయినా లేదన్నారు. తెదేపా హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దళితుల కోసం 27సంక్షేమ పథకాలు అమలు చేశారని కాని అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం వాటన్నంటిని రద్దు చేసిందని మండిపడ్డారు. చంద్రబాబునాయుడు మాదిగ, రెల్లి కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తే ఆ కార్పొరేషన్లకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. సీఎం జగన్మోహన్రెడ్డి కులానికొక కార్పొరేషన్ ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటూ తూతూ మంత్రంగా కార్పొరేషన్లకు ఛైర్మెన్లను నియమించి వారి పదవీ కాలం ముగిసే సమయం వచ్చినప్పటికి ఆ కార్పొరేషన్లకు నిధులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. 2018లో ఎస్సీ ఎస్టీ చట్టంలో కొన్ని సెక్షన్లను తొలగించాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని తీర్పును వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీ దళితుల పక్షాన పోరాటం చేసిందని గుర్తు చేశారు. సైకో పాలన పోయి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని సైకిల్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చంద్రబాబు నాయుడు, నారా లోకేష్లు చేపట్టిన బహిరంగ సభల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని తెదేపాకు మద్దతు పలకాలని కైలాష్ కోరారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో 25శాతం ఉచిత సీట్లకు దరఖాస్తు

**అవుకు, మే4, ప్రభాతవార్త:** ప్రైవేట్ పాఠశాలల్లో 25శాతం ఉచిత సీట్లకు ఈనెల 6వ తేది నుండి దరఖాస్తు చేసుకోవాలని అవుకు మండల ఎంఈవో శ్రీధర్రావు తెలిపారు. ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం-2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు 25శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించడం జరుగుతుందని 2023-2024 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతిలో ఉచితంగా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు విద్యార్థుల తరుపున ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రెండవ విడత దరఖాస్తు చేసుకునేవారు ఈనెల 6వ తేది నుండి 15వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 6వ తేది నుండి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో తెలియజేశారు.

## మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి..

– నీరు సరఫరాపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..



**కోసిగి, మే 4, ప్రభాతవార్త :** మేజరు గ్రామ పంచాయతీ కోసిగిలో మంచినీటి సమస్యను పరిష్కారించేందుకు కృషి చేస్తానని మేజరు సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ అన్నారు.. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంచినీటి సరఫరా సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసారు.. ఈ సందర్భంగా సర్పంచ్ అయ్యమ్మ మాట్లాడుతూ గత మూడు రోజులుగా మారుతున్న వాతా వరణం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతోందని, దీంతో నీటి సరఫరాకు కూడా కొన్ని ప్రాంతాల్లో అంతరాయం ఏర్పడిందన్నారు.. కాగా ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి నేతృత్వంలో ఇంచార్జీ మురళీమోహన్రెడ్డి సహకారంతో గ్రామంలో నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టామన్నారు.. విద్యుత్ అంతరాయం వలన తుంగభద్ర నది వద్ద ఉన్న ఎస్ఎపీ స్కీం నుండి రావాల్సిన నీరు, అలాగే దుద్ది చెరువు వద్ద ఏర్పాటు చేసిన బోర్లు నుండి రావాల్సిన నీరు సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు.. విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగితే మంచినీటి సమస్యను తొలగించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు..అయితే ప్రతిపక్షాలు ఈ నీటి విషయంలో అనవసరపు రాద్ధంతం చేస్తున్నారని విమర్శించారు..గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరమన్నారు.. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మాణిక్యరాజు, యువనాయకులు సంజిపోగు రాజేష్, తదితరులు పాల్గొన్నారు..

## టిప్పుసుల్తాన్ జీవిత శైలిని, చూపించిన మార్గాన నడుద్దాం

**కర్నూలు న్యూసిటి, మే 4, ప్రభాతవార్త:** దేశం నుంచి ఆంగ్లేయులను తరలించడానికి పోరాడి వీరమణం పొందిన స్వాతంత్ర సమరయోధుడు టిప్పు సుల్తాన్ చూపిన మార్గంలో మనమందరం నడుద్దామని సోషల్ డెమెక్రటిక్ పార్టీ అఫ్ ఇండియా నగర అధ్యక్షులు అష్ఫాక్ హుస్సేన్ అన్నారు. గురువారం కర్నూలు అసె ంబ్లీ కౌన్సిల్ తరుపున స్వాతంత్ర్య సమరయోధుడు టిప్పు సుల్తాన్ షహిద్ డే (వర్ధంతి) జరుపుకున్నారు. నగర అధ్యక్షులు మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ అంగ్లేయులకు భయపడకుండా తమ దమ్ముచూపి తన సత్తా చాటి ఆంగ్లేయులకు భయపడకుండా ఎదుర్కొన్న మొట్టమొదటి స్వాతంత్ర్య సమరయోధుడు టిప్పు సుల్తాన్ అన్నారు. ఆయనకున్న బిరుదు మిస్ ఆయిల్ మ్యాన్ మొదటిసారి యుద్ధంలో ఉపయెగించి ఆంగ్లేయులను వణుకుపుట్టించాడు. వందేళ్ళ తోడేలా జీవితం కన్నా ఒక్కరోజు పులిలా బ్రతకాలి అనేవారు. ఆయన జీవిత శైలిని చూపించిన మార్గాన్ని మేమందరం నడుస్తు నేటి సమస్యలను ఎదుర్కోవాలి అన్నారు. కర్నూలు నగరంలో టిప్పు సుల్తాన్ పేరుతో సర్కిల్ నిర్వహించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నగర అధ్యక్షులు అషా ఫ్క్ హుస్సేన్, కౌన్సిల్ సభ్యులు హాబిబ్ ఖాన్, జలీల్, షేక్ షఫి, షెక్షావలి, షెక్ అబ్దుల్లా వార్డు నాయకులు పాల్గొన్నారు.

## రామాలయంలో వెంకటేశ్వరస్వామికి నవదశ వార్షికోత్సవం, పంచామృతాభిషేకం



**నంద్యాల హాస్పటల్, మే 4, ప్రభాతవార్త:** పట్టణంలోని రామాలయంలోని శ్రీకోదండరామాలయంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి నవదశ వార్షికోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీభగవత్సేవా సమాజ్ అధ్వర్యంలో సముద్రాల సూరయ్య, వంకదార మధుసూధన్రావు, మాఘం గురుప్రసాద్, దేరశెట్టి శ్రీనివాస్ల అధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. వెంకటేశ్వరస్వామికి పంచామృతాభిషేకంతో పూజలు, సువర్ణరత్న అభరణ అలంకారాలు, విశ్వేక్షణపూజ, నవకుంభాధరణ, రక్షాబంధనం, వేద అధ్యాయనం, అగ్నిప్రతిష్ట, సామాన్యక్రియ హోమం, మూలమంత్రహోమంలు నిర్వహించారు. విష్ణుసహస్రనామార్పణ పూర్ణహుతి కార్యక్రమాలను అధిక భక్తుల మధ్య నిర్వహించారు. శ్రీదేవిభూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణం ఊరేగింపును శ్రీనివాసనగర్, సంజీవనగర్, పురవీధుల గుండా గ్రామోత్సవకార్యక్రమం నిర్వహించారు. శనివారం అన్నమాచార్య జయంతి సందర్భంగా పంచామృత అభిషేకం, అన్నమ్మయ్య సంకీర్తన కార్య క్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్థంభ ప్రతిష్టాపన వేడుకలు

– ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి



**52-బసాపురం(మంత్రాలయం), మే 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ధ్వజస్థంభ ప్రతిష్టాపన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, సర్పంచ్ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు రూ.3 లక్షలతో నిర్మించిన ధ్వజస్థంభం, నవగ్రహాలను ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి చేతుల మీదుగా ప్రార ంభించారు. అంతకుముందు లోక కళ్యాణార్థం దేవాలయంలో ప్రత్యేకహోమాలు నిర్వహించారు. ఈ హోమాల్లో ఎంఎల్ఏ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఎంఎల్ఏకు మంగళ హారతి, తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదిం చారు. గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలు, పాడిపంటలు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంఎల్ఏ స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మికాంత్రెడ్డి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వచనాలు పొందారు. తరలి వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు.

## బి.ఆర్.ఆర్.నగర్లో గుంతల పరిస్థితిపై నిరసన



**నందికొట్కూరు, మే 4, ప్రభాతవార్త:** పట్టణంలోని కర్నూలు రోడ్డులో గల బైరెడ్డి రాజశేఖర్రెడ్డి కాలనీలో చిన్న వర్షం వచ్చిన నడువలేని పరిస్థితి ఉందని, మూడు సార్లు శాసనసభ్యులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించారని అయిన ఎవరు పట్టించుకోలేదని గురువారం ఐఎఫ్టియు, పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో నిరసన తెలిపి గుంతలలో మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా ఐఎఫ్టియు జిల్లా నాయకులు పి.లాజరస్, పిఓడబ్ల్యూ మహిళా నాయకురాలు శిరీషా, పిడిఎస్యు డివిజన్ కార్యదర్శి మద్రిస్వామి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరు చెబుతు మౌళికమైనటువంటి రోడ్లను, డ్రైనేజీలను పట్టించుకోవడంలేదని దీంతో కాలనీలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పన్నులు వేలలో ముక్కుపిండి వసూలు చేస్తున్నారని కాలనీలలో మాత్రం రోడ్ల గురించి పట్టించుకోవవడంలేదని వారు విమర్శించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి సమస్యలను పరిష్కారించాలని లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఆంధోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్, మస్తాన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్య సరికాదు

– జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం




**నంద్యాల విద్య మే 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్య సరికాదని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు పేర్కొన్నారు. గురువారం కార్యాలయంలో ఉపాధ్యాయుల సమస్యలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు మేకల సుబ్బన్న, జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్రుడు, లక్ష్మణ్నాయక్, రాజు, శ్రీనివాసులు అధ్వర్యంలో ఉపాధ్యాయులతో ముఖాముఖీగా చర్చించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ వేసవి సెలవుల్లోనే పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అడహక్ ప్రమోషన్లు క్రమబద్ధికరించాలని బదిలీల్లో ఉపాధ్యాయులందరికి న్యాయం జరిగేలా ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేయాలని సూచించారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. 3,4,5 తరగతులను హైస్కూల్లో విలీనం చేయడం మానుకోవాలని, నాడు నేడు పనుల నుంచి ప్రధానోపాధ్యాయులను తప్పించాలని డిమాండ్ చేశారు. 2019 నుంచి రావాల్సిన పిఆర్సీ అరియర్స్, డిఏ అరియర్స్, ఏపిజిఎల్ఐ, పిఎఫ్ బకాయిలు, సిపిఎస్ బకాయిలు అన్నింటిని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు జనతా ఇన్సూరెన్స్ చెక్కులు పంపిణి



**నందికొట్కూరు, మే 4, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రెండు రైతు కుటుంబాలకు జనతా ఇన్సూరెన్స్ పథకం కింద మంజూరు అయిన చెక్కులను గురువారం పట్టణంలోని జిల్లా సహకార బ్యాంక్ మేనేజర్ సరోజమ్మ అందజేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు జూపాడుబంగ్లా మండలంలోని తాటిపాడు గ్రామానికి చెందిన షేక్ ఇదూర్బాష, తరిగోపుల గ్రామానికి గొల్ల నడిపి నారాయణ అనే వ్యక్తులు రోడ్డు ప్రమాదంలో మరణించారని, అయితే వీరు 80బన్నూరు సొసైటిలో సి.కె.సి.లోన్ అప్పుదారులై ఉన్నారు. మృతి చెందిన ఇద్దరికి జనతా ఇన్సూరెన్స్ వర్థించడంతో ఒక్కొక్కరికి రూ. 2లక్షలు చొప్పున పరిహారం చెక్కులను వారి నామినీలైన సైదాభీ మరియు పద్మావతమ్మకు మేనేజర్ చెక్కులను అందజేశారు. సిఇఓ చంద్రశేఖర్గౌడ్ పాల్గొన్నారు.

## జాబ్కార్డువున్నవారందరికీ ఉపాధిపనులు కల్పించాలి



**పగిడ్యాల, మే 4,ప్రభాతవార్త :** జాబ్కార్డువున్నవారందరికి పనులు కల్పించాలనీ పనులకు వారిని పిలువాలనీ మండల అభివృద్ధి అధికారి బివి.రమణఅన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం ఎపిఓ మద్దిలేటి అధ్యక్షతన జాతీయ ఉపాధిహామీ పథకంపై అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేశారు. పగిడ్యాల గ్రామపంచాయతీ పరిధిలోని మేటీలకు గ్రామైఖ్యసంఘ సభ్యులకు ఉపాధిహామీపథకంపై అవగాహన కల్పించారు. జాబ్కార్డుఉన్నవారందరిని ఉపాధిపనులకు పిలువాలనీ వారికి పథకంగురించి వివరించి వారిలో అవగాహన కల్పించవలసిన బాధ్యత ఎంతైనావుందనీ ఎంపిడిఓ బివి.రమణ సూచించారు. ఈ కార్య క్రమంలో ఎపిఓ మద్దిలేటి, ఈసీ అశోక్, ఉపాధిసిబ్బంది పాల్గొన్నారు.

## వరి పంట కోత ప్రయోగం



**గడివేముల, మే04, ప్రభాతవార్త ;** రబీలో సాగుచేసిన వరి పంటపై గురువారంనాడు పంట కోత ప్రయోగం చేసినట్లు మండల వ్యవసాయ అధికారి హేమసుందర్రెడ్డి తెలిపారు. గడివేముల గ్రామానికి చెందిన పసుల బోయ వెంకటరమణ పొలంలో రబీలో సాగుచేసిన వరి పంటపై పంటకోత ప్రయోగం చేయగా 5-5 మీటర్ల ప్లాటులో 16.320 కేజీలు, ఒక ఎకరాకు 35 బస్తాల దిగుబడి వచ్చినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది మృతి

-బీసన్న కుటుంబసభ్యులకు మట్టిఖర్చులకు నగదు అందజేత..



**వెల్దుర్తి,మే4,ప్రభాతవార్త :** వెల్దుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో సబార్డినేట్‌గా పనిచేస్తున్న బీసన్న అకాల మరణం చెందాడు.ఇతని భార్య జయశీలమ్మకు గురువారం ఎంపిడిఓ శ్రీనివాసరావు,ఇఓఆర్డీ నరసింహులు మట్టిఖర్చులకు గాను రూ.25వేల రుపాయల నగదును అందించారు.

## రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ



**వెల్దుర్తి,మే4,ప్రభాతవార్త :** ఏపి కాంగ్రెస్ కమిటీ ప్రతినిధి సభ్యులు అహ్మద్‌అలీఖాన్ 46వ జన్మదినం సందర్బంగా వెల్దుర్తి పట్టణంలోని సామాజిక ఆరోగ్యకేంద్రంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాష ఆధ్వర్యంలో రోగులకు పాలు,బ్రెడ్లు పంపిణీ చేశారు.డాక్టర్లు బాలచంద్రా రెడ్డి,రంగసా ్వమి,అలిసాహెబ్ చేతుల మీదుగా రోగులకు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాకీర్,దస్తగిరి,చాంద్‌బాష, అల్తాఫ్, చిన్న,రాజు,ఖాదర్‌వలి,నరసింహా,వెంకటేష్‌తదితరులు పాల్గొన్నారు.

## నారాలోకేష్‌ను కలిసిన జిల్లా తెదేపా నాయకులు బొమ్మనశివశంకర్‌రెడ్డి



**వెల్దుర్తి,మే4,ప్రభాతవార్త :** యువగళం పాదయాత్రలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌ను జిల్లాతెదేపా సీనియర్ నాయకులు వెల్దుర్తి బొమ్మన శివశంకర్‌రెడ్డి మర్యాదపూర ్వకంగా కలిశారు.ఈ సందర్బంగా నారాలోకేష్ శివశం కర్‌రెడ్డిని అప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. పార్టీ అభివృద్ధికి చేస్తున్న సేవలపై ఆయనను అభినందించారు. రానున్నది తెదేపా ప్రభుత్వమని నారాలోకేష్ తెదేపా నాయకులు,కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, టి.ఇ.బలరాం గౌడ్,నాయకులు వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై బీరుసిసాతో దాడి

**ఉయ్యాలవాడ, మే 4, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ మండలంలోని ఆర్ జంబులదిన్నె గ్రామానికిచెందిన కొర్రా పెద్ద సుబ్బయ్యపై బీరుసిసాతో దాడి చేశారు. అదే గ్రామానికి చెందిన బట్టి రామచంద్రుడు, నర్సి రెడ్డిలు కలిసి చౌడమ్మదేవాలయం వద్ద కూర్చోనివున్న పెద్ద సుబ్బయ్యపై పాతకక్షలు మనసులో పెట్టుకొని బీరుసీసాతో దాడిచేయగా ముఖంమీద తీవ్రంగా గాయపడినట్లు ఎఎస్ఐ రామకృషా ్ణరెడ్డి తెలిపారు. ఇరువురిపై కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఏఎన్ఎం సమస్యలు పరిష్కరించండి

**కర్నూలు న్యూసిటి, మే 4, ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడుద ల రజనీ కర్నూలుకు వచ్చిన సందర్భంగా రెండవ ఏఎన్ఎం సమస్యలు పరిష్కరించాలని ఆమెకు వినతిపత్రం ఇచ్చి సన్మానించారు. ఈసందర ్భంగా రెగ్యులైజేషన్ గురించి మాట్లాడి 02-05-2023న జారీచేసిన జిఓ నం.60 విడుదల చేయడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. రెగ్యులర్ ట్రాన్స్‌ఫర్స్ కూడ కావాలని,డిప్టేషన్ ట్రాన్స్‌ఫర్స్ తీసేయాలని వినతిపత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, మంత్రి విడుదల రజనీకి, కమిషనర్‌కు హృదయపూర్వక దన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎం రాష్ట్ర అద్యక్షురాలు కె రవి నా జ్యోతి, వసంత, పిఎస్ జ్యోతి, శ్వేతా, నారా యణమ్మ, రమణమ్మ, శోభ, బేబీ, హేమలతలు వినతిపత్రం సమర్పించారు.

## ఘనంగా నరసింహాస్వామి జయంతి వేడుకలు

**శిరివెళ్ల, మే 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మహాదేవపురం పొలిమేర పరిధిలో గల నల్లమల అటవీప్రాంతంలో వెలసిన శ్రీసర్వనరసింహాస్వామి ఆలయంలో గురువారం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ఈఓ నరసయ్య అధ ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా శ్రీ లక్ష్మినరసింహస్వామి కళ్యాణోత్సవం

**పత్తికొండ,మే4,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణ సమీపంలోని ఆదోని రోడ్డులో వెలసిన పత్తికొండ ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో శ్రీ లక్ష్మినరసిం హస్వామి కళ్యాణోత్స వాన్ని శ్రీకాంత్ స్వామి,ఆలయ అభివృద్ధి కమిటీ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ఉదయం 9 గంటల నుండి కళ్యాణోత్స వం అంగరం వైభవంగా పూజలు నిర్వహించారు.స్వామివారికి ఆకుపూజలు,కుంకుమార్చన,మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కళ్యాణోత్స వంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.భక్తులు విరివిగా విరాళాలు అందించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి ట్రస్ట్ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు,శ్యామ్ ప్రసాద్, శ్రీనివాసులు,ఈరన్నశెట్టి,ధనుంజయ్‌గౌడ్,ఆంజనేయులు,వీరాంజనేయులు,వీరే ంద్ర,సాయినాథ్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.



## వైద్యఆరోగ్య విధానాల రూపకల్పనలో రాష్ట్ర ఐఎంఏకు స్థానం కల్పించాలి



**నంద్యాల హాస్పటల్, మే 04, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య విధివిధానలు రూపిందించే సమయంలో రాష్ట్ర ఐఎంఏకు స్థానం కల్పించడం ద్వారా వైద్యుల ఆలోచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకోవడానికి ఆస్కారం ఏర్పడుతుందని నంద్యాల ఐఎంఏ వైద్యులు నంద్యాల పర్యటనకు వచ్చిన ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు. గురువారం నంద్యాల పర్యటనకు వచ్చిన ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనికి నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డితో కలిసి ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా.జి.రవికృష్ణ వైద్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రంలోని అంశాలను పరిశీలించిన మంత్రి రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శితో చర్చించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని డా. రవికృష్ణ తెలిపారు. ఈసందర్భంగా మంత్రి విడదల రజనిని ఐఎంఏ వైద్యులు ఘనంగా సత ్కరించి త్వరలో నంద్యాలలో మెడికల్ కళాశాల ప్రారంభం అవుతున్న సందర్భంగా మంత్రికి ధన్యవాదలు తెలిపారు. అనంతరం డా.రవికృష్ణ మాట్లాడుతూ ఆసుపత్రుల ఏర్పాటులో ఏర్పడుతున్న అవరోధాలను, సమస్యల గురించి మంత్రికి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రముఖ వైద్యులు మధు చిన్న పిల్లల ఆస్పత్రి అధిపతి జూపల్లె రాకేష్‌రెడ్డి, డా.మధుసూదన్‌రావు, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా.విజయభాస్కర్‌రెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు డా.జఫ్రుల్లా, డా.చంద్రశేఖర్, కోశాధికారి డా.పనిల్, డా.అనిల్‌కుమార్, డా.వినోద్, ఐఎంఏ మహిళా విభాగం నాయకులు డా.నాగమణి, డా.నర్మదా, డా.వసుధ, డా.అరుణకుమారి, డా.శైలజ, డా.షబ్నం తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని మహిళా సమాఖ్య అధికారులు



**పత్తికొండ,మే4,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలోని మండల మహిళా సమాఖ్య అధికారులు సమయపాలన పాటించడంలేదని ప్రజలు ఆరోపిస్తునా ్నరు. కార్యాలయానికి అధికారులు ఉదయం 11 గంటలైనా రావడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఆ కార్యాలయానికి అధికారులు సక్రమంగా హాజరుకావడంలేదని ఆ కార్యాలయానికి ఎప్పుడు తాళం వేస్తున్నారని ఆరోపిస్తున్నారు.ఏపీఎంతోపాటు సీసీలు,ఆఫీస్ సిబ్బంది సమయానికి కార్యాలయాన్ని తెరవకుండా నిర్లక్ష్యంగా వ్యవహిరస్తున్నారని ఆరోపిస్తున్నారు.విధులకు అధికారులు సక్రమంగా హాజరుకావడం లేదని దీనికి సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం చెందారు.సీసీలు బ్యాంకు చుట్టు తిరుగుతు కార్యాలయానికి సక్రమంగా హాజరుకావడంలేదని ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి అధికారులు సమయపాలన పాటించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## నాటుసారా విక్రేత అరెస్టు

**దేవనకొండ,మే 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుండ్లకొండ గ్రామానికి చెందిన అక్రమంగా పాటుసారాను విక్రయిస్తున్న ఈడిగ నరసయ్యగౌడ్‌ను అరెస్టుచేసినట్లు ఎస్ఐ భూపాలుడు గురువారం విలకరులకు తెలిపారు.అతనివద్దనుండి 7 లీటర్ల నాటుసారాను స్వాధీన పరుచుకొని రిమాండ్ నిమిత్తం పత్తికొండమేజిస్ట్రేట్ ముందు హాజరు పరచినట్లు తెలియజేశారు.మండలంలో ఎవరైనా కర్ణాటక మద్యం,నాటు సారా విక్రయాలు జరిగితే అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ముచ్చుమర్రిలో భారీగా పోలీస్‌బందోబస్తు



**పగిడ్యాల, మే 4,ప్రభాతవార్త :** ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు, నందికొట్కూరు రూరల్ సిఐ సుధాకరెడ్డి అదేశాలమేరకు పగిడ్యాల మండలం ముచ్చుమర్రిలో భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ నాగార్జున గురువారం రాత్రి తెలిపారు.ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ముచ్చుమర్రిలో శుక్రవారంశ్రీ జమ్ములపరమేశ్వరీ దేవి వి గ్రహప్రష్ఠా గుడిప్రతిష్ఠా నేపథ్య ంలో భారీగాపోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేచయడం జరిగిందనా ్నరు. అదేవిధంగా సంకిరేణిపల్లెలో సుంకులమ్మ విగ్రహప్రతిష ్ట నేపథ్యంలో బందోబస్తు ఏర్పాటు చేశామనీ ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తప్పవనీ ఎస్ఐ నాగార్జున హెచ్చరించారు.

## వివాహా వేడుకల్లో భూమా



**శిరివెళ్ల, మే 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోవిందపల్లె గ్రామంలో జరిగిన పలు వివాహా కార్యల్లో భూమా కుటుంబానికి చెందిన పలువురు ప్రముఖులు వివాహాకార్యక్రమాలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. భూమా దంపతుల తనయుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి వివాహా వేడుకలకు హాజరుకా వడంతో పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనస్వాగతం పలికారు. పలువురు వివాహా కార్యక్రమాలో పాల్గొని వధువరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు ఆదర్శ దంపతులుగా జీవించాలని ఆశీర్వదించారు. అలాగే భూమా కిశోర్‌రెడ్డి సైతం పలు శుభకార్యాలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయనకు పలువురు ప్రముఖులు ఘనస్వాగతం పలికారు.

## బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి



**పాములపాడు,మే4,ప్రభాతవార్త :** పేద,మధ్య తరగతి ప్రజలకు కేంద్రప్రభుత్వం బీమా పథకాలను అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు మేనేజర్ నాగేంద్రమ్మ తెలిపారు. గురువారం పాములపాడులోని బ్యాంకు ఆవరణలో ప్రధానమంత్రి బీమా పథకాలపై ప్రజలకు అవగహాన కల్పించారు .బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా(పియంజేజేబివై) ఇన్సురెన్స్‌కు 18 నుంచి 50సంవ్సరాల వారు అర్హులన్నారు.సంవత్సరానికి రూ.436చెల్లిస్తే సాధరణ మరియు ప్రమాదవశాత్తు మరణానికి రూ.2లక్షల ఇన్సురెన్స్ కవరేజ్ ఉంటుందని,ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన ద్వారా రూ,20 చెల్లిస్తే రూ.2లక్షల ఇన్సురెన్స్ కవరేజ్ ఉంటుందని బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఖాతాదారులను బ్యాంకు మేనేజర్ కోరారు.కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది వైష్ణవి,శంకర్‌రావు,మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కోలుకోలేక యువతి మృతి



**బేతంచెర్ల,మే4,ప్రభాతవార్త:** పట్టణంలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన మునగాల సుజాత(22)అనే యువతి కర్నూలులో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ బాలాజీసింగ్ గురువారం తెలిపారు.వివరాల మేరకు డ్రైవర్స్ కాలనీకి చెందిన రామేశ్వరి,సుబ్బరాయుడుల కుమార్తె అయిన సుజాతకు తల్లిదండ్రులు పెళ్లి సంబంధాలు చూస్తుండడంతో తనకు పెళ్లి ఇష్టంలేదని చదువు పూర్తయిన తరువాత పెళ్లి చేసుకుంటానని చెప్పినా తల్లిదండ్రులు వినలేదని ఏప్రిల్ 16వ తేదిన పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు తెలిసిందన్నారు.దీంతో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందిందని మృతురాలి తండ్రి సుబ్బరాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ బాలాజీసింగ్ తెలిపారు.

## 7న మూడు మకాలమ్మ విగ్రహ ప్రతిష్ట



**దేవనకొండ,మే 4,ప్రభాతవార్త:**ఈ నెల 7వ తారీఖున వరిముక్కల గ్రామంలో మూడు ముకాలమ్మ విగ్రహ ప్రతిష్ట గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహి స్తున్నట్లు గ్రామ పెద్దలు గురువారం విలేకరులకు తెలిపారు.నేటినుండి మొదలై 7వ తారీఖు వరకు సు ంకుల పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట,మూడు ముకాలమ్మ విగ్రహ ప్రతిష్ట,పాదు కాలు,ధ ్వజస్థంభం,శిఖర కలశ ప్రతిష్ట తదితర కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలియజేశారు.7వ తారీఖున ఉదయం 8 గం.నుండి శుభ పుష్కరాంశం నందు యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట,ప్రాణ ప్రతిష్ట,దీక్షా హోమం,పూర్ణాహుతి, మంగళ హారతితో పాటు అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.


## ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పాములపాడు రూరల్,మే4,ప్రభాతవార్త :** బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 7న జరుగనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారతీయ బహుజన్ సమాజ్‌వాదిపార్టీ నందికొట్కూరు నియోజకరవర్గ నాయకులు లింగాల స్వాములు ప్రజలను కోరారు.గురువారం పాములపాడులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో నిరుద్యోం పెరిగి పోతున్న ఉద్యోగాల కల్పనలో కేంద్ర-రాష్ట్రప్రభుత్వాలు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.అగ్రవర్ణ కులాలకు 10శాతం రిజర్వేషన్ కల్పించి బహుజనులకు తీరని అన్యాయం చేశారన్నారు.సమస్యల పరిష్కారం కోసం జరుగనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా నవగ్రహాలు, వాల్మీకి మహర్షి ప్రతిష్టాపన

**- హాజరైన పాలకుర్తి దివాకర్‌రెడ్డి**

**- రూ.లక్ష విరాళం అందజేసిన పాలకుర్తి తిక్కారెడ్డి తనయుడు**



**కౌతాళం, మే04, ప్రభాతవార్త ;** మండలంలోని ఓబుళాపురం గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాల యంలో నవగ్రహాలు, వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామపెద్దల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి తనయుడు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయనను ఆలయ నిర్వాహకులు, గ్రామపెద్దలు శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఆలయ అభివృద్ధికి పాలకుర్తి దివాకర్‌రెడ్డి రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప దేని, జిల్లా కార్యదర్శి కొట్రేష్‌గౌడ్, బీసీ సాధికారిక సభ్యులు సిద్ధు, కావిలి ఈరప్ప, నరసింహులు, శివప్పగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహస్వామి జయంతి వేడుకలు



**కౌతాళం, మే04, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో నరసింహ స్వామి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో సుదర్శనహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగరాజుగౌడ్, సూపరింటెండెంట్ వెంకటేష్, ప్రధాన పూజారి ఈరప్ప, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆలయంలో స్వామివారం జయంతి వేడుకలను ఘనంగా చేపట్టడం జరిగిందన్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ఈరన్నస్వామి వారి నిత్యాన్నదానానికి విరాళం అందజేత



**కౌతాళం, మే04, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి వారి ఆలయంలో శాశ్వత నిత్యాన్నదానానికై ఆదోనికి చెందిన భక్తులు పీసీ రామ్‌ప్రసాద్, పి.లక్ష్మిదేవి దంపతులు రూ.50 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్బంగా వారికి దేవస్థాన ఆలయ అధికారులు స్వామివారి దర్శనం, స్వామివారి శేష వస్త్రము, లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదం కల్పించి బాండు పేపర్, స్వామివారి ఫోటోను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్బంగా వారు వారు మాట్లాడుతూ శాశ్వత అన్నదానానికి విరాళం అందజేయాలని మొక్కుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే అందజేసినట్లు చెప్పారు. ముమ్మందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది మల్లికార్జున, బి.రాజ్‌కుమార్ ఉన్నారు.

**– కౌంటింగ్ మిషన్‌ను అందజేసిన దాతలు**

హైదరబాద్‌కు చెందిన కొత్తింటి ఆనంద్‌కుమార్ అండ్ కొత్తింటి రూపరమయ్యలు ఉరుకుంద ఈరన్న స్వామి వారి ఆలయానికి నగదు కౌంటింగ్ మిషన్‌ను గురువారం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు,మే04,ప్రభాతవార్త :** లోక కలా ్యణంకోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకోని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.కాగా దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయసా ్వమివారికి పంచామృతాభిషేకం,విశేష పూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్దరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే ్వరూపములో దత్తాత్రేయునీగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స ్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయలవారు తపస్సు చేశారని ప్రతీతి.అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

# రోగులకు మెరుగైన సేవలు అందించండి

## - ప్రభుత్వాసుపత్రిలో వసతి సౌకర్యాలపై, చికిత్సపై రోగులను ప్రశ్నించిన మంత్రి



**నంద్యాల, మే 4, ప్రభాతవార్త:** నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యచికిత్సలు అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి విడుదల రజనీ ఆసుపత్రి వైద్యాధికారులను అదేశించారు. గురువారం నంద్యాల పట్టణంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వార్డులను కలియతిరిగి రోగులను ఆత్మీయంగా బాగున్నారా అని పలకరిస్తు క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. మంత్రి రోగులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధునిక వైద్యసేవలు పేద ప్రజలకు అందేవిధంగా ఆరోగ్యశ్రీలో కూడ కొత్త జబ్బుల కోసం అనేక ఏర్పాటు చేశారని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్, ఎపీఎంఎస్ఐడిసి ఎండి మురళీధర్‌రెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడి , మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, దృశ్య కళల అకాడమి చైర్మన్ సునీతా అమృతరాజ్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.వెంకరటమణతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి విడుదల రజనీ ప్రభుత్వ సర్వజన వైద్యశాల లోని ఓపి విభాగం మొదలుకొని అన్ని వార్డులు కలియతిరిగి రోగులను అప్యాయం గా, అత్మీయంగా పలకరిస్తు అందుతున్న వైద్యసేవలపై అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు మెరుగైన ఆధునిక వైద్యసేవలు అందించి అవసరమైన మందులను పంపిణి చేయాలని వైద్యాధికారులను మంత్రి అదేశించారు. ఆసుపత్రి లోని ఓపి బ్లాక్, ఎంసిహెచ్, ఎన్ఐసియు, ఆపరేషన్ థియోటర్‌లను అత్యవసర చికిత్స విభాగాలను సందర్శించారు. అక్కడున్న రోగులతో మాట్లాడుతూ ఇక్కడ సేవలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. మందులు సకాలంలో అందిస్తున్నారా లేదా అని గర్భిణి స్త్రీలతో మాట్లాడారు. రోగులు మంత్రికి బాగున్నాయని సమాధానం ఇచ్చారు. అనంతరం టెలిమెడిషన్‌కు సంబంధించి జిల్లాలోని ఎక్కడి నుండైనా ఆరోగ్యసిబ్బంది సర్వజన వైద్యశాలలోని స్పెషలిస్టు వైద్యసలహాలు తీసుకొని చికిత్స సేవలు పొందవచ్చని మంత్రి వివరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు వరప్రసాద్, డిప్యూటి సూపరింటెండ్ మహబూబ్‌బాష, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, నర్సింగ్ పర్యవేక్షకులు నాగరాణి, గైనకాలజిస్టు స్నిగ్ధ తదితరులు సంబంధిత వార్డుల గురించి మంత్రికి వివరించారు.

### వన్‌టౌన్ సీఐగా విక్రమసింహా

## బాధ్యతల స్వీకరణ

### - సస్పెన్షన్ ఎత్తివేత



**ఆదోనిటౌన్, మే 4, ప్రభాతవార్త ;** ఆదోని వన్ టౌన్ సీఐగా బి.వి.విక్రమసింహా గురువారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. 2021లో కర్నూలు తాలూకా పోలీస్‌స్టేషన్‌లో సీఐగా పనిచేస్తున్న విక్రమసింహా సెబ్ దాడుల్లో పట్టుబడిన 105 కేజీల వెండిని భద్రపరచడం, ఆయన బదిలీ అనంతరం బాధ్యతలు స్వీకరించిన అధికారికి రాతపూర్వకంగా అప్పగించడంలో నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు విచారణ చేసి సస్పెండ్ చేశారు. అయితే విచారణలో వాస్తవాలు వెలుగుచూశాయి. దీంతో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు సీఐ విక్రమసింహాను మళ్లీ ఆదోని వన్‌టౌన్ సీఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధికారుల ఆదేశాల మేరకు గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో విధుల పట్ల మంచిపేరు సంపాదించుకున్న విక్రమసింహాపై వేసిన సస్పెన్షన్ ఎత్తివేసి పోస్టింగ్ ఇవ్వడం పట్ల ఆదోనిలోని పలువురు ప్రముఖులు, పోలీసు సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ యేడాది విక్రమసింహాకు పోలీసు సేవా పతకం కూడా అందించడం జరిగింది.

## చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు - డిఎస్పీ



**నందికొట్కూరు, మే 4, ప్రభాతవార్త:** చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారు అయిన కఠిన చర్యలు తప్పవని ఆత్మకూరు డిఎస్పీ ఎ.శ్రీనువాసరావు తెలిపారు. నూతనంగా భాధ్యతలు చేపట్టిన డిఎస్పీ గురువారం నందికొట్కూరు పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి నమోదు అయిన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతు డివిజన్ పరిధిలో ఎక్కడైన ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతు శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వదిలే ప్రసక్తేలేదని, అలాగే అక్రమ మద్యం మరియు నాటు సారా అమ్మకాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా పెట్టి వాటిని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడ శాంతి భద్రతలకు సహాకరించాలని, ఎవరైన సమాచారం ఇస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. చట్టాన్ని చేతుల్లో తీసుకొనకుండా ఏమైన సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలని ఆయన సూచించారు. అలాగే శ్రీశైలం పుణ్యక్షేత్రానికి భక్తులు మరియు ప్రముఖులు వస్తూంటారని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మా పరిధిలో అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో పట్టణ సి.ఐ.విజయ్‌బాస్కర్, రూరల్ సి.ఐ.సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## జల్సాలకు అలవాటు పడి..

### - వ్యాపారం ముసుగులో చోరీ...

### - రూ.4 లక్షలు నగదు స్వాధీనం, 9 మంది నిందితులు అరెస్ట్



**ఆదోనిటౌన్, మే04, ప్రభాతవార్త ;** జల్సాలకు అలవాటుపడి పిక్‌ప్యాకెట్లను కొట్టడం పనిగా ఎంచుకున్నారు. బొమ్మలు, వెంట్రుకలు, పండ్లు వ్యాపారం ముసుగులో రద్దీగా ఉండే ప్రాంతాలు, రాజకీయ నాయకుల సమావేశాలు జరిగిన ప్రాంతాల్లో జేబులో నుంచి నగదు, వాలెట్(పర్సులు) కొట్టేస్తూ జీవనం సాగిస్తున్న ఓ ముఠాను గురువారం ఆదోని త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.4 లక్షలు నగదు, 9 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. త్రీటౌన్‌లో సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో త్రీటౌన్ సీఐ శ్రీరామ్ వివరాలను వెల్లడించారు. ఆదోని పరిసర ప్రాంతాల్లోని నెరుడప్పల గ్రామానికి చెందిన పెద్దయ్య, వందవాగిలికి చెందిన హుసేని, బసిరెడ్డిలు ఏప్రిల్ 19వ తేదీన ఫిర్యాదు చేశారు. 20న కేసు నమోదు చేశారు. విచారణ చేపట్టిన సీఐ నేరగాళ్ల కోసం గాలిస్తున్నారు. గురువారం రాజారెడ్డి కాలనీ పులివెందులకు చెందిన మావిళ్ల ఎరుకలప్ప, వైఎస్సార్ జిల్లా సింహాద్రిపురానికి చెందిన మల్లికార్జున, అనంతపురంలోని చంద్రబాబుకొట్టాలకు చెందిన పెద్దన్న, బుక్కరాయసముద్రంలోని గాంధీనగర్‌కు చెందిన ఎరుకల చిన్నసుంకయ్య, బాబుజగ్జీవన్‌రామ్ కాలనీ కురుగుంట్ల అనంతపురం జిల్లాకు చెందిన మామిళ్ల వెంకటేష్ అనంతపురంలోని సాయినగర్‌కు చెందిన ఎరుకల శ్రీనివాసులు, సత్యసాయి జిల్లా మారాల గ్రామానికి చెందిన ఎరుకల నారాయణస్వామి, అనంతపురం పట్టణం ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ ప్రాంతానికి చెందిన ఎస్.వెంకటరాముడు, అనంతపురం టౌన్ బుద్దప్పనగర్‌కు చెందిన శెట్టిలింగమయ్యను ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డులో అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.4 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చెప్పారు. అనంతపురం, అంతర్ జిల్లాలైన కడప, అనంతపురం, సత్యసాయి జిల్లాలకు చెందిన నిందితులు వ్యాపారం ముసుగులో చోరీలకు పాల్పడుతున్నట్లు అంగీకరించారు. గతంలో కూడా వీరిపై కేసులు ఉన్నాయా లేదానన్న విషయంపై విచారణ జరుపుతున్నట్లు సీఐ చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలంలో మద్యం పట్టివేత



**శ్రీశైలంప్రాజెక్టు, మే04, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో పాతళగంగ రోడ్డులో ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో నాగన్న అనే వ్యక్తి మధ్యం విక్రయిస్తున్నడం సమాచారం పోలిసులకు అందడంతో గురువారంనాడు నాగన్న ఇంట్లో సోదాలు నిర్వహించగా 148 మధ్యం బాటిళ్లు దోరకడంతో వాటని పోలిసులు స్వాదినం చేసుకోవడం జరిగిందని శ్రీశైలం ఒకటవ పట్టణ పోలిస్టేషన్ ఎస్.ఐ లక్ష్మన్‌రావు తెలిపారు. ఈ మేరకు మధ్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకోని కేసు నమొదు చేసి రిమాండుకు పంపడం జరుగుతుందని వివరించారు. ఈక్రమంలో సిఐ దివాకర్‌రెడ్డి విలేఖర్లతో మాట్లడుతూ ఉదయం 11 గంటల సమయంలో నాగన్న ఇంటిపై విర్వో ప్రదీప్‌తో కలసి తనిఖీ నిర్వహించగా మధ్యం దోరికనట్లు వివరించారు. శ్రీశైలంక్షేత్రంలో దేవదాయ దర్మదాయ చట్టంను అనుసరించి మధ్య విక్రయాలు జరపడం నేరం అని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు గైకోనడం జరుగుతుందని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిపై పోలిసులు నిత్యం నిఘా ఉంటుందని చెప్పారు. ఎవ్వరైన నిబందనలు ఉల్లఘించి వ్యవహరించే వారు ఉంటే పోలిసులు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు పోలిసులు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. సేష్టన్ హెడ్ కానిస్టేబుల్ సుబ్బారాజు, కానిష్టేబుల్లు తదితరలు పాల్గోన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

### - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న న్యాయమూర్తి

### - సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికిన అధికారులు



**మంత్రాలయం, మే 4, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై హైకోర్టు న్యాయమూర్తి శ్యాం సుందర్ కుటుంబసమేతంగా గురువారం మంత్రాలయం విచ్చేశారు. దర్శించుకున్నారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరిని శ్రీమఠం అధికారులు రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎమ్మిగనూరు న్యాయమూర్తి గురు అరవింద్, తహశిల్దార్ చంద్రశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు ఉన్నారు.

## నవరత్నాల సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**నంద్యాల, మే 04, ప్రభాతవార్త:** ప్రతి నెలా ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాల సంక్షేమ పథకాలతో కూడిన క్యాలెండర్‌ను నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ చాంబర్‌లో నవరత్నాల సంక్షేమ క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, డీఎల్డీఓ జనార్ధన్, డీఐపీఆర్ఓ మల్లికార్జునతో కలిసి జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విదంగా ఏడాది పొడవునా ఏ నెలలో ఏ సంక్షేమ పథకం అందజేస్తుందో వివరాలతో కూడిన సంక్షేమ క్యాలెండర్ ద్వారా ముందుగానే ప్రకటించి తదనుగుణంగా ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, ఇతర ప్రజాప్రతినిధులకు పంపిణీ చేయాలని సూచించారు.

## అవోపా అక్యూప్రెషర్ శిబిరంలో ఎమ్మెల్యే సతీమణి



**ఆదోనిలీగల్, మే04, ప్రభాతవార్త ;** పట్టణంలో అవోపా మహిళా విభాగ్ ఆధ్వర్యంలో ఆరు రోజులపాటు నిర్వహిస్తున్న ఉచిత అక్యుప్రెషర్ శిబిరానికి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సతీమణణ శైలజరెడ్డి పాల్గొన్నారు. గుజరాత్ నుంచి వచ్చిన వైద్యులతో ఐదు రకాల థెరపీ చేయించుకున్నారు. ఈ పద్ధతి ద్వారా మందులు లేకుండా ఎన్నో వ్యాధులు నయమవుతున్నాయని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలకు సేవలు అందించాలని నిర్వాహకులను ఆమె కోరారు. అవోపా మహిళా సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ఈనెల 6వ తేదీ వరకు ఉంటుందని నిర్వాహకులు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. రాజస్థాన్ నుంచి వచ్చిన డాక్టర్లు తనరాజ్‌చౌదరి, రేవంత్‌చౌదరి, మహిళా విభాగ్ సభ్యులు సంగీత, మమతాశ్రీ, హిమబిందు, గీత, యశోద, పరిమళ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన టీడీపీ నాయకులు



**బేతంచెర్ల, మే4, ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ మంత్రి, తెలుగుదేశం నాయకులు కొల్లు రవీంద్రను బేతంచెర్ల టీడీపీ నాయకులు గురువారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయం నందు కలిశారు. డోన్ నియోజకవర్గం టీడీపీ వాల్మీకి సాధికార కన్వీనర్ టైలర్ రాముడు, ఆవుల రామకృష్ణ, పట్టణ కార్యవర్గ సభ్యుడు సెటిల్‌మెంట్ శెట్టిలు మాజీ మంత్రి కొల్లు రవీంద్రను మార్యదపూర్వకంగా కలిశారు. కొల్లు రవీంద్ర టైలర్ రాముడిచేత టీడీపీ డోన్ నియోజకవర్గ వాల్మీకి సాధికార కన్వీనర్‌గా ప్రమాణస్వీకారం చేయించినట్లు వారు తెలిపారు.

## కడప కేంద్ర కారాగారంలో జీవిత ఖైదీ మృతి

**వెలుగోడు, మే 4, ప్రభాతవార్త:** హత్యా నేరం కేసులో కడప కేంద్ర కారాగారంలో జీవిత ఖైదీగా శిక్ష అనుభవిస్తున్న నంద్యాల జిల్లా వెలుగోడుకు చెందిన తెలుగు రామాంజనేయులు(58) మృతి చెందాడు. ఏప్రిల్ 17న రామాంజనేయులు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు కారాగారం సిబ్బంది తరలించారు. అక్కడ చికిత్స పొందుతు కోలుకోలేక ఖైదీ మృతి చెందడంతో ఈ విషయాన్ని గురువారం కడప కేంద్ర కారాగారం అధికారులు మృతుని కుటుంబసభ్యులకు సమాచారం అందజేశారు.

## నియోజకవర్గంలోని ఆరోగ్యశాఖ అభివృద్ధి పనుల పై ఆరా తీసిన మంత్రి విడదల రజిని



**బేతంచెర్ల, మే4, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని నంద్యాలలోని ఓ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డితో కలిపి పాల్గొని బేతంచెర్లలోని బుగ్గన ఇంటికి గురువారం వచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై ఆరోగ్యశాఖ, వైద్యశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగింది. అలాగే బేతంచెర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి సాగరికా, దంత వైద్యులు వెంకటేష్ వైద్యశాలలో నవజాత శిశువుల సంరక్షణ పరికరాలు, రక్తనిల్వలకు అవసరమైన పరికరాలు, వైద్యాన్ని మెరుగుపరిచేందుకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలని కోరడం జరిగింది. వైద్యులు సేవలను మరింత మెరుగ్గా అందించాలని మంత్రి సూచించారు. మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు తదితరులు ఉన్నారు.

## పాంషావలి కుటుంబాన్ని పరామర్శించిన ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



**బేతంచెర్ల, మే4, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పట్టణంలోని సంజీవనగర్ కాలనీలో ఇటీవల కుక్కకాటుతో మృతి చెందిన పాంషావలి కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. పాంషావలి భార్య పిల్లలతోపాటు అతని తండ్రి మాబాషాకు అధైర్యపడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇస్తూ పరామర్శించారు. మంత్రితోపాటు పీఎస్ ప్రతాప్‌రెడ్డి, బ్రహ్మనాయుడు, శ్రీనివాసులరెడ్డి, ఆ కాలనీ వైకాపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సంక్షేమం అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం



**బండిఆత్మకూరు, మే 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తెలిపారు. మండలంలోని గురువారం సోమయాజులపల్లె గ్రామంలో గడప గడపక మన ప్రభుత్వ కార్యక్రమం చేపట్టారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే శిల్పాకు స్థానిక నాయకులు స్వాగతం పలికారు. అనంతరం గడప గడపకు వెళ్లి వైసీపీ పాలనలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయా లేదా అని ప్రజల వద్దకు వెళ్లి అరాతీశారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, నేరవేర్చిన హామిలను ఇంటింటికి వివరిస్తు ప్రజల సమస్యలపై అరాతీశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అయా కుటుంబాలకు చేకూరిన లబ్దిని వివరిస్తు ప్రభుత్వం ముద్రించిన బుక్‌లెట్‌లను లబ్దిదారులకు అందజేశారు. పలువురు ఎమ్మెల్యే శిల్పాకు పలు సమస్యలు తెలియజేశారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులకు సమస్యలు త్వరగతిన పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, జేసిహెచ్ మండల కన్వీనర్ పుల్లారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, వైసీపీ నాయకులు చక్రపాణి, తిరుపతయ్య, ఎంపిటిసి రామయ్య, జమాల్, ఎంపిడిఓ వాసుదేవగుప్తా, హౌసింగ్ ఎఈ సుంకిరెడ్డి, వెటర్నరీ డాక్టరు గౌసియాబేగం, మండల అధికారులు, గ్రామనాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో టిడిపికి పూర్వ వైభవం

### - లోకేష్ పాదయాత్రలో భూమా



**నంద్యాల విద్య మే 4, ప్రభాతవార్త:** యువగళం పాదయాత్ర నంద్యాల జిల్లాలో పాణ్యం నియోజకవర్గంలో గురువారం ప్రవేశించింది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి, గౌరి చరితా, యువకులు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా భూమా మాట్లాడుతూ రాష్ట్రంలో జగనాసుర పాలన అంతమయ్యేరోజులు దగ్గరలో ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో మద్యం, ఇసుక, మాఫియ పెరిగిపోయిందన్నారు. రాష్ట్రంలో మద్యపాన నిషేదం అనిచెప్పి సొంత బ్రాండ్‌లను ప్రజలమీదకు వదులుతున్నారని అరోపించారు. 2019 ఎన్నికల్లో కోడికత్తికేసు, బాబాయ్ హత్యకేసులో సానుభూతి సంపాదించి ముఖ్యమంత్రి అయ్యాడన్నారు. పెన్షనర్లకు ఉద్యోగులకు 5వ తేది అయినప్పటికి జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఈప్రభుత్వం ఉందంటే అర్థికంగా దివాళ తీసిందని ఆరోపించారు. నంద్యాల మున్సిపల్‌కౌన్సిల్‌లో అవినీతి మయంపై సొంత కౌన్సిలర్లే అరోపిస్తున్నారని పేర్కొన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు విజయం తథ్యమని పేర్కొన్నారు. పాదయాత్రలో పాల్గొన్న ప్రజలందరు స్టార్ పాలకేంద్రం అధ్వర్యంలో ఉచిత మజ్జిగ బ్రహ్మనందరెడ్డి అధ్వర్యంలో పంపిణి చేశారు. కార్యక్రమంలో విశ్వేశ్వర్‌రెడ్డి, ముద్దం నాగనవీన్, మనియార్ ఖలీల్, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిడుతూరు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీయస్పీ



**మిడుతూరు, మే04, ప్రభాతవార్త ;** మిడుతూరు పోలీస్‌స్టేషన్‌ను గురువారం మధ్యాహ్నం డీయస్పీ శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆత్మకూరు డీయస్పీగా బాధ్యతలు చేపట్టాక మొదటిసారిగా పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా డీయస్పీ మండలంలోని విశేషాలు అడిగి తెలుసుకున్నారు. నంద్యాలకు వెళుతూ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించినట్లు డీయస్పీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మారుతిశంకర్ పాల్గొన్నారు.